
కథ

# చేజ్ అండ్ చలాన్

డా॥ జె. భాగ్యలక్ష్మి

**నా**కు మెలుకువ వచ్చింది. లేద్దామనుకొంటుండగానే ఫోన్ మోగింది. అదీ సెల్‌ఫోన్. రాత్రి చార్జింగ్ కని కాస్త దూరంగా పెట్టానేమో పడకలో నుండి లేవక తప్పలేదు. చలి విపరీతంగా ఉంది వెచ్చటి రజాయి తొలగించి, పక్కనున్న కుర్చీ నుండి ఉలెన్ ఓవర్‌కోటు తీసి హడావుడిగా కప్పుకొంటూ ఫోన్ వైపు నడిచాను. అవతల గొంతు సర్ తాజ్‌ది. వాళ్ళ బావమరిది ఇంట్లో ఏదో ఫంక్షనట. తను ఈరోజు డ్యూటీకి రాలేదట. ఇక నేను మాట్లాడటానికి ఏమి మిగిలింది? గడియారం ఆరు చూపిస్తోంది. ఒక గంటలో నేను బయలుదేరాలి. పైగా డ్రైవరు రావటం లేదు. ఈ శుభవార్త చెప్పటానికా అన్నట్లు మేల్కొల్పులా నన్ను నిద్రలేపాడు.



ఒకప్పుడు డ్రైవింగ్ అంటే నాకు చాలా సరదా. పనున్నా, లేకున్నా కారు డ్రైవ్ చేసుకొంటూ అలా తిరిగివస్తే చాలా హాయిగా ఉండేది. ఇప్పుడు ఢిల్లీ ట్రాఫిక్ ఎంత పెరిగిందంటే కారు తీసుకొని రోడ్డుమీదకు వెళ్తే పద్మవ్యూహంలో చిక్కుకొన్న అభిమన్యుడు గుర్తుకు వస్తాడు. ఎంతో మెలకువగా కుడి ఎడమలు, ముందు వెనకలు చూస్తూ, బండ్లు తప్పించుకొంటూ కారు నడపాలి. చినుకు చినుకుకూ బాణం వేస్తూ అర్జునుడు ముందుకు సాగినంత చాకచక్యం కావాలి.


ఈ నగరంలో దేశంలోని అన్ని నగరాల కంటె ఎక్కువ సంఖ్యలో కార్లున్నాయంటారు. ఆ సంగతి అటుంచి ప్రతి వీధి మలుపులో ఏవో తవ్వకాలు, నిర్మాణాలు, డైవర్షన్లు ఉన్నాయి. ఓవర్ బ్రిడ్జిలు తయారవుతున్నాయి. మెట్రోరైలు నగరమంతా వ్యాపిస్తోంది. అందుకే పైనా, క్రిందా, అట్టడుగున నిర్మాణాలే. ఒకో అంగుళం తేడాలో ఒక కారు మరో కారును ఒరుసుకొనే ప్రమాదముంది. బంపర్ టు బంపర్ డ్రైవ్ చేసుకొంటూ ఇదివరకు అరగంటలో చేరుకొనే స్థలాలు ఇప్పుడు గంట, గంటన్నరలో చేరుకో గలుగుతున్నాం. ఇదీ ఒకందుకు మంచిదేననిపిస్తుంది. ఎక్కడికి ఆలస్యంగా బయలుదేరినా ''సారీ, సారీ ట్రాఫిక్‌లో చిక్కుకొన్నాను'' అనవచ్చు. విదేశాలల్లో కూడా ఇవే మాటలు వినవస్తాయి. ఎవరూ తప్పుగా అనుకోరు.

మనసులో కాబోయే పనుల గురించి ఆలోచన, అనుకొన్న పనులు సరిగా అవుతాయో లేదో నన్న టెన్షను, ఇవన్నీ పెట్టుకొని ఢిల్లీ నగరంలో కారు డ్రైవ్ చెయ్యటమనేది గొప్ప సాహసమే అనుకోవాలి. ఈ రోజు, ముఖ్యంగా మా ఆఫీసుకు విదేశీ ప్రతినిధులు వస్తున్న రోజు, ముఖ్యమైన సమావేశం జరగనున్న రోజు, రెండు గంటలు ముందుగా ఆఫీసు చేరుకోవలసిన రోజు, డ్రైవరు తాను రాలేనని ఫోను చెయ్యటం చాలా చికాకనిపించింది. అయినా పనులు అగవు కదా!

త్వరగా తెమిలి బయలుదేరే ముందు అడ్రసుల పుస్తకం దగ్గర పెట్టుకొని ఫొటోగ్రాఫర్లకు, మీడియా వాళ్ళకు పంక్షన్ గురించి గుర్తు చేశాను. ఆఫీసుకు వెళ్ళే ముందు పూల గుత్తులు తీసుకెళ్ళాలి. నిన్ననే ఆర్డరిచ్చాను. పువ్వుల దుకాణం నాకు

దారిలో రాదు. దానికోసం ప్రత్యేకంగా రెండు కిలో మీటర్లు మరో దారిన వెళ్లాలి.

అప్పటికి ఇంకా ట్రాఫిక్ తక్కువగానే ఉంది. ఇంకో గంటలో వీధులు క్రిక్కిరిసిపోతాయి. ఈ మాత్రం మన్నించినందుకు దేవుడికి థ్యాంక్స్ చెప్పుకొంటూ సెల్‌ఫోన్ ఆఫ్‌చేసి కారు స్టార్ట్ చేశాను. డ్రైవ్ చేస్తున్నప్పుడు ఫోను మోగిందంటే ''మోగనీలే'' అని ఊరుకో



## చార్మి సౌందర్య రహస్యం....

**బొ**ద్దుగా, ముద్దుగా ఉండే చార్మికి బాక్సాఫీసు హిట్లు పెద్దగా లేకపోయినా నిర్మాతలు ఈ రోజుకీ ఆమె ఇంటి ముందు క్యూ కడుతున్నా



రంటే దానికి కారణం ఆమె అందమే అన్నది అందరికీ తెలిసిందే! తాను సన్నజాజి తీగలా సన్నగా, నాజుకుగా లేకపోయినా అందగత్తెననే అంటోంది ఈ పంజాబీ ముద్దు గుమ్మ. అందంగా కనపడడానికి పెద్దగా కష్టపడనని కూడా చెబుతోంది. పార్టీలంటే మొదట్నించి పెద్దగా ఇష్టం లేదు. తప్పనిసరి అయితే తప్ప పార్టీలకు వెళ్లను. వెళ్ల వలసి వచ్చినా, అక్కడ అతిగా మాత్రం తినను. అలాగని కడుపు మాడ్చుకోను అని చెప్పింది. అక్కడున్న ఫుడ్ ఐటెమ్స్ అన్నీ కొద్ది కొద్దిగా రుచి చూసి వదిలేస్తాను. రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేయించుకుంటాను. అదే విధంగా పళ్లు, పళ్ల రసాలు చాలా ఎక్కువగా తీసుకుంటాను. పళ్లు ఆరోగ్యానికే కాకుండా చర్మ సౌందర్యాన్ని పరిరక్షిస్తాయి. అందుకే సౌందర్య సాధనాల మీద కన్నా పళ్ల మీదే ఎక్కువ ఆధారపడతానని అంటోంది. ఇక మేకప్ విషయానికి వస్తే, షూటింగ్ ఉంటే తప్ప మేకప్ అస్సలు వేసుకోను. బయటకు వెళ్లినా, శుభకార్యాలకు వెళ్లినా చాలా తక్కువ మేకప్ మాత్రమే వేసుకుంటాను. ఇక డైట్ విషయానికి వస్తే నూనె పదార్థాలకు, వేపుడు పదార్థాలకు, స్పైసీ ఫుడ్‌కి దూరంగా ఉంటాను అంటూ చెప్పుకొచ్చింది.

టానికి లేదు. జవాబివ్వటానికీ లేదు. బుర్రలో అదో టెన్షన్. ట్రాఫిక్ పోలీసులు చలాన్లు వేయటానికి సిద్ధంగా ఉంటారు. కారులో బెల్టులు వేసుకోవటం రూలుగా చేసినప్పుడు ప్రతి నెలా రెండు, మూడు చలాన్లు పోస్టులో వచ్చేవి. ఫలానా చోట ఉదయం ఎనిమిది గంటల యాభై నిముషాలకు రెడ్‌లైట్ క్రాసు చేశారంటూ వచ్చేది. వాస్తవంగా అన్ని పొరపాట్లు జరిగి ఉంటాయా అని అనుమానం.

చట్టమంటే భయభక్తులున్న పౌరులం, పక్క కారు వాడు ''ఢీ'' కొట్టి దూసుకుపోయినా చేసేదేమీ లేక బండిని వర్కుషాపు వైపు మళ్ళించే వాళ్ళం అన్ని అపరాధాలు చేస్తామా? ఏమో! ఎవరికీ చెప్పుకోవాలి! ఈ చట్టాలు చేసిన కొత్తలో ప్రతి పోలీసూ ఇన్నికేసులు తీసుకొని రావాలని లక్ష్యం పెట్టారేమో ఎవరికి తెలుసు? ఒకోసారి ఎడమ వైపుకు కారు తిరిగినా పట్టుకొనే వారు. ఆ వైపు వెళ్ల కూడదనే సూచనలేవీ ఉండేవి కాదు. ఈ చిన్నచిన్న పొరపాట్లు డబ్బుతోనే సర్దుకొనేవి.

మొత్తానికి ఫ్లోరిస్టు దుకాణం చేరుకొన్నాను. చక్కటి పూలగుత్తులు నాలుగు, ఇరువైపులా ఉన్న టేబిల్స్ మధ్య అలంకరించటానికి మరో రెండు గుత్తులు సిద్ధంగా ఉన్నాయి. అవన్నీ చక్కగా కారులో సర్దించుకొని ఆఫీసు వైపు బయలుదేరాను. అప్పటికే సమయం ఎనిమిది దాటింది. మరో పది నిముషాల్లో ఆఫీసు చేరిపోవచ్చు. ప్రస్తుతానికి అంతా కంట్రోలులో ఉన్నట్టే.

అప్పుడే క్రీచ్‌మని శబ్దం. ఒళ్లు జలదరించింది. సడెన్ బ్రేకు వేసి ముందుకు తూలాను. నా కారుకు అడ్డంగా ట్రాఫిక్ పోలీసు బైకు. అతను నన్నే తీవ్రంగా చూస్తూ కిందకు దిగుతున్నాడు. మొబైల్ పోలీసుల బలగమన్నమాట. ఈ మధ్యనే నాలుగు వందల బైకులూ, నూరు పి.సి.ఆర్. వ్యానులు ట్రాఫిక్ నేరస్తులను పట్టుకోటానికి ఉపయోగిస్తున్నారని చదివాను. కాని ఇప్పుడు నేను చేసిన నేరమేమిటి? ఇతనెందుకు నన్ను వెంటాడాడు?

నేను నెమ్మదిగానే డ్రైవ్ చేశాను. ఏ నియమమూ అతిక్రమించలేదు. మరి ఈ 'చేజ్ అండ్ చలాన్' (వెంటాడి చలాన్ చేసే సిబ్బంది) ఆఫీసర్ నావెంట ఎందుకు పడ్డట్లు? ఇప్పటికే నాకు ఆలస్యమవుతోంది. ఇక ఈ వ్యవహారంలో పడ్డానంటే.. భగవంతుడా!

'టక్..టక్' అని డోరుకొట్టి తలుపు తెరవమని వేలుతో సైగ చేశాడు ఆఫీసరు.

తలుపు తెరిచారు.

''ఏమి అంకుల్. పెద్దవాళ్లు మీరే పొద్దున్నే రెడ్ లైట్ దాటి వచ్చేస్తున్నారు?''

''నేనెక్కడ దాటాను?'' అన్నాను అయోమయంగా.

''నిజాముద్దీన్ దగ్గర దాటారు అంకుల్. అప్పటినుండీ నేను మీ వెంటే వస్తున్నా''

నాకేం తోచలేదు. మెదడు పని చేయటం మానేసింది.

'నేను ఆఫీసు చేరుకోవాలి. తొందరగా ఆఫీసు చేరుకోవాలి' అనే ఆలోచనే నా బుర్రలో తిరుగుతోంది.

''ఏమాలోచిస్తున్నారు..'' అని నవ్వుతున్నాడు. నేనింకా డ్రైవరు సీట్లోనే ఉన్నాను.

''మీ లైసెన్స్ చూపించండి''

వెనక ప్యాంటు జేబులోనుండి ప్రయత్నం మీద పర్సు పైకి లాగాను. దానిలో అన్ని అరలూ వెతికి లైసెన్స్ తీసి అతనికి చూపించాను.

ఇప్పటి వరకూ కన్నార్పకుండా నన్నే చూస్తున్నాడు. లైసెన్స్ చూసి తిరిగి ఇచ్చేస్తూ ''ఊ.. పదకొండు వందలు చలాను కట్టండి'' అన్నాడు.

''పదకొండు వందలా?''

''అవును. మీకు తెలియనిదేముంది? నేరానికి వంద రూపాయలు ఫెనాల్టీ. నేరస్తునికి బుద్ధి చెప్పటానికి వెయ్యి రూపాయలు''

నాకూ తెలుసు. ఐదువందలు మాత్రమే ఎక్కువ కట్టమంటున్నారు కాని వెయ్యి రూపాయలు కాదు.

''అలా చూస్తారేమిటి అంకుల్. ఇప్పుడిదే రేటు''

నేను పర్సులోపల డబ్బు చూస్తున్నాను. చటుక్కున నా పర్సు లాగేశాడను. లోపలున్న డబ్బంతా తీసుకుని పర్సు నా చేతిలో పెట్టాడు. నేను తేరుకునే లోపుగా మెరుపులా వెళ్లి మోటారు బైక్ స్టార్ట్ చేసి క్షణంలో మాయమయ్యాడు.

'ఇదెక్కడ ఘోరం! ఇదేమి చట్టం' అనిపించింది. పదిహేను వేలదాకా ఉన్న పర్సు నిముషంలో ఖాళీ అయింది. ఇదంతా ఆలోచించే టైమ్ లేదు. గుండె వేగంగా కొట్టుకుంటోంది. ఆ షాకుతో కాళ్లూ చేతులూ వణకుతున్నట్టనిపించింది. పక్కనున్న నీళ్ల సీసానుండి నీళ్లు తాగి నన్ను నేను కూడదీసుకుని ఆఫీసుకు వెళ్లిపోయాను.

మా ఫంక్షన్ బాగా జరిగింది. డెలిగేషన్‌తో చర్చలు మా సంస్థకు లాభదాయకంగా ఉన్నాయి. లంచ్ కూడా ఏర్పాటు చేశాం. ఆ తర్వాత అందరూ వెళ్లిపోయారు.

నేనొక్కడినే కూర్చుని ఆలోచిస్తుంటే పొద్దున జరిగిన సంఘటన చాలా అసహజంగా ఉందనిపించింది. చలానయితే నా చేతికి ఏదైనా కాగితమివ్వాలి కదా! నిజాముద్దీన్ నుండి చేజ్ చేసిన బైకు పోలీసు నేను ఫ్లోరిస్టు దగ్గర పూలు తీసుకుంటున్నప్పుడు నన్నెందుకు అడగలేదు? దొంగ లాక్కున్నట్టు పర్సు లాక్కుని డబ్బు తీసుకోవటమేమిటి?

నాకు తెలిసిన సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరుకు ఫోను చేశాను. ఆయన నా కథంతా విని ''ఇదేదో ఫ్రాడ్'' అన్నాడు.

''చేజ్ అండ్ చలాన్ పథకం కింద బైకులను వేగంగా నడపటానికి సిబ్బందికి ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చిన మాట నిజమే. నేరస్తులను పట్టుకొని చలాన్ చెయ్యమన్న మాటా నిజమే. కాని మీరు చెప్పిన కేసు వింటుంటే వీడెవడో దొంగ అనిపిస్తోంది''

''అదెలా? యూనిఫామ్‌లో ఉన్నాడు'' అన్నాను.

''యూనిఫామ్‌దేముంది? అద్దెకు ఏ యూనిఫామైనా దొరుకుతుంది కదా! ఇంకా మీరు సంతోషించాలి. మీరేమాత్రం గొడవ చేసినా వాడు కత్తి బైటకు లాగినా లాగేవాడే. అప్పుడింకెంత ఘోరం జరిగేది? యు ఆర్ లక్కీ'' అని ఫోను పెట్టాశాడాయన.

*


చిరునామా
డాక్టర్ జె. భాగ్యలక్ష్మి
ఎ, 13/29బి, ఫోర్ట్ వ్యూ అపార్ట్‌మెంట్స్
కల్కాజి ఎక్స్‌టెన్షన్, న్యూ ఢిల్లీ-110019